# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం 19 నవంబర్ 2024

Digital Edition


## పోలీసు వ్యవస్థ కూటమికి సెల్యూట్ కొడుతుంది

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టడం దారుణమని వైసీపీ నాయకులు ఆరోపించారు. చరిత్రలో నియంతలు కాలగర్భంలో కలిసిపోయారని, మీరెంత అంటూ కూటమి నాయకులను హెచ్చరించారు.వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు మానుకోవాలని, సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టులు పెట్టిన ఐటీడీపీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి ఆర్కె రోజా ,మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి, తదితరులు సోమవారం తిరుపతి పోలీస్టోస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రోజా మీడియాతో మాట్లాడారు.పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళితే కనీస స్పందన లేదని విమర్శించారు. ఫిర్యాదు రిసిప్ట్ కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. పోలీసు వ్యవస్థ కూటమికి సెల్యూట్ కొడుతుందని, మీ నెత్తి మీద ఉన్న టోపీ మీద ఉన్న ఆ మూడు సింహాలకి సెల్యూట్ కొట్టి న్యాయంగా పనిచేయాలని సూచించారు. పోలీసులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని వెల్లడించారు.తప్పులు చేసి తప్పించుకోవడంలో, వ్యక్తిత్వ హననంలో చంద్రబాబు సిద్ధహస్తుడని విమర్శించారు. వైసీపీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులను చేయడానికి ఫేక్ ఐడీలు సృష్టించి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని అన్నారు. వైసీపీకి పోరాటాలు కొత్త కాదని, ప్రభుత్వం తప్పుడు విధానాలకు పాల్పడితే చరిత్రహీనులుగా మిగిలిపోతున్నారని అన్నారు.



## 'మటన్ వార్' చరిత్రలో నిలుస్తుంది



ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ ఎంపీ విందుపై సమాజ్వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. అక్కడ జరిగిన 'మటన్ వార్' చరిత్రకెక్కిందని విమర్శించారు.బీజేపీ ఎంపీ విందుపై సమాజ్వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. అక్కడ జరిగిన 'మటన్ వార్' చరిత్రకెక్కిందని విమర్శించారు. .సోమవారం మజ్వాన్లో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఉప ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీపై ఆయన మండిపడ్డారు.

## ప్రశ్నిస్తే సంకెళ్లు నిలదీస్తే అరెస్టులా..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్ను పోలీసులు మళ్లీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. దిలీప్ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నిస్తే సంకెళ్లు వేయడం.. నిలదీస్తే అరెస్టు చేయడం సరికాదన్నారు కేటీఆర్.నియంత రాజ్యమది.. నిజాం రాజ్యాంగమిది.. అని రేవంత్ రెడ్డి సర్కార్ను దుయ్యబట్టారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపినందుకే కొణతం దిలీప్ అరెస్ట్.. విచారణకు రమ్మని పిలిచి అక్రమంగా అరెస్ట్ చేస్తారా? అని ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు.ఎన్నాళ్లు ఈ అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తావ్! ప్రజాస్వామ్య ప్రేమికులం.. ప్రజాస్వామ్యబద్ధంగానే ఎదుర్కొంటాం! అని తేల్చిచెప్పారు కేటీఆర్. నీ అక్రమ అరెస్టులకో.. నీ ఉడత బెదిరింపులకో.. భయపడం..! నీ అక్రమ అరెస్టులకు భయపడేవాడు ఎవరూ లేరిక్కడ అని కేటీఆర్ స్పష్టం చేశారు. చివరగా జై తెలంగాణ అని పేర్కొంటూ కేటీఆర్ తన ట్వీట్ను ముగించారు.



## ఫార్మా కంపెనీపై ఎందుకంత ప్రేమ

ప్రజా గొంతుక డెస్క్ కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీకి స్థలం ఇవ్వని గ్రామస్తులపై దాడి ఘటనను బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని ప్రశ్నించారు.కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మాకంపెనీకి స్థలం ఇవ్వని గ్రామస్తులపై దాడి ఘటనను బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా ఖండించారు. ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు.లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు.

## మహిళా బస్ డిపో ప్రారంభం



ప్రజా గొంతుక డెస్క్ వీరిలో 89 మంది డ్రైవర్లు, 134 మంది కండక్టర్లు ఉన్నారని చెప్పారు. అయితే అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్న మహిళలు రవాణా రంగంలో కూడా తమ హక్కులను పొందాలనే ఆలోచనతోనే ఈ డిపోను ప్రారంభించామని రవాణా శాఖ మంత్రి తెలిపారు.సరోజినీ నగర్ డిపోకు ఓ ప్రత్యేక ప్రాముఖ్యత కూడా ఉంది.. అదేంటంటే.. గతంలో సరోజినీ నగర్ డిపోగా పిలువబడే సఖి డిపో ఢిల్లీ రవాణా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ఏప్రిల్ 1954లో ప్రారంభించబడిన సఖి బస్ డిపో..ఢిల్లీలోనే మొట్టమొదటి బస్ డిపో. నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి చెందిన ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీ నాయుడు పేరు మీదుగా పేరుపొందిన ఈ ప్రగతికి, సాధికారతకు దీటుగా నిలుస్తోంది.ఇక్కడ మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఏప్రిల్ 10, 2015న డిటిసిలో చేరిన ఢిల్లీ తొలి మహిళా బస్సు డ్రైవర్ వంకదావత్ సరిత కూడా సరోజినీ నగర్ డిపోలో తన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆమె ఇప్పుడు కూడా విధుల్లో ఉన్నారు. ఢిల్లీ అంతటా మరిన్ని మహిళా డిపోలను అందుబాటులోకి తెచ్చేలా విశాల దృక్పథంలో సఖి డిపో మొదటి అడుగు అంటున్నారు విశ్లేషకులు.

## శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్..



ప్రజా గొంతుక డెస్క్ టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. తిరుమలలో రాజకీయాలు మాట్లాడటంపై నిషేధం విధించింది. అంతేకాదు ఇకపై గంటలకు గంటలు అంటే శ్రీవారి దర్శనానికి 20 నుంచి 30 గంటలు ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా రెండు, మూడు గంటల్లోనే స్వామివారి దర్శనం అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.తిరుమలలో కొత్తగా ఏర్పడి టీటీడీ పాలకమండలి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలను టీటీడీ ఛైర్మన్ బీఆర్. నాయుడు వెల్లడిస్తూ.. శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్ చెప్పారు. శ్రీవారి దర్శనం కోసం సర్వ దర్శనంలో వెళ్ళే భక్తులు తక్కువ సమయంలోనే దర్శనం చేసుకునే విధంగా సరికొత్త విధానం తీసుకుని రానున్నామని చెప్పారు. ఇకపై పవిత్ర క్షేత్రం తిరుమలలో రాజకీయ మాట్లాడటంపై నిషేధం అని చెప్పారు. ఎవరైనా అతిక్రమిస్తే కేసులు పెడతామని చెప్పారు. అంతేకాదు తిరుమలలో అతిథి గృహాలకు సొంతపేర్లు పెట్టరాదన్నారు. తిరుమలలో శారదాపీఠం పూర్తిగా నిబంధనలు అతిక్రమించింది.. కనుక విశాఖ శారదాపీఠం లీజు రద్దు చేసి స్థలాన్ని తిరిగి తీసుకుంటామని శారదాపీఠం భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు బి.ఆర్.నాయుడు స్పష్టం చేశారు.

## తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదు



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ పార్టీపై కార్యకర్తలు కాస్తంత గుర్రుగా ఉన్నారంటూ తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే సంగారెడ్డి వేదికగా నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉండే స్వేచ్ఛ మరే ఇతర పార్టీలో లేదని, ఉండదని అన్నారాయన.సందర్భంగానే పార్టీపై కార్యకర్తలు గుర్రుగా ఉండటంలో తప్పు లేదని, వారికి ఆ హక్కు ఉందంటూ చెప్పుకొచ్చారు. ఏది ఏమైనా కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగానే ఉంటుందని చెప్పారు మహేష్ కుమార్. కార్యకర్తలు.. సీఎం రేవంత్‌ను వ్యతిరేకించినా కూడా అది పార్టీ కోసమే తప్ప వ్యక్తిగతం కాదని వివరించారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 11 నెలల్లోనే ఎంతో అభివృద్ధి మొదలైందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధిని చూస్తోందని వ్యాఖ్యానించారాయన.కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుంది. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యింది. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదు. హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడు. చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరు" అని జోస్యం చెప్పారు.



# కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## కాంగ్రెస్ నాయకుడు కావలి గోవింద్

ప్రజా గొంతుక పెబ్బేరు రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కావలి గోవింద్ అన్నారు సోమవారం పెబ్బేరు మండల పరిధి శాగపూర్ గ్రామంలో పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని సింగల్ విండో వైస్ చైర్మన్ ఆంజనేయులు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా కావలి గోవింద్ మాట్లాడుతూ..రైతులకు అందుబాటులో ఉండేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు, అదేవిధంగా మా ప్రభుత్వం సన్న రకం పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తుందని కావున రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలనిఆయన అన్నారు.ఈ కార్యక్రమం మాజీ వైస్ ఎంపీపీ బాలచంద్ర రెడ్డి,కృష్ణయ్య, సందీప్ రెడ్డి,మరాఠి మన్యం, పగడాల కృష్ణ,సంధ ఈశ్వర్, జక్కుల శీను,గొల్ల రామకృష్ణ, కడుకుంట్ల శ్రావణ్ కుమార్, బలరాం,గువ్వలగోపి, మహాదేవు నాయుడు, కుమ్మరి నరసింహ,గ్రామ రైతులు,గ్రామ ప్రజలు,హ మాలి సంఘం తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మాజీ ఎమ్మెల్యే..

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక నిరుపేదల పాలిట ముక్యమంత్రి సహాయనిది ఒక వరంలా మారిందని, ప్రతి ఒక్కరూ సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.ల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన బసంతి భాయ్, ప్రకాష్ గౌడ్, డి. కృష్ణ, జె.నారాయణ రాజులకుముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం ఒక్కొక్కరికి రూ. 60000/- చెక్కులను నలుగురికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో అందించారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు భాదిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, మల్లం శ్రీనివాస్, సంజయ్ కుమార్, మోతే శ్రీనివాస్, గుమస్తా మధుసూదన్, షాకీర్, రామిరెడ్డి, నరేందర్, తోకల శ్రీను, మోహన్ రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.నియోజకవర్గంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతులు అందజేశారు. ఆయా సమస్యలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.



# దుబాయి రామాజిపేట్ వారధి సంఘం చేయూత.

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం లోని రామాజి పేట్ గ్రామానికి చెందిన న్యావనంది మధు అనే యువకుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కాగ మృతుని కుటుంబం పేదరికం తో ఉండడంతో ప్రవాస భారతీయులు దుబాయ్ లో వారధి సంఘం మృతుని కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆర్థిక చేయుతనందించారు. ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశం వెళ్లిన రామాజిపేట్ యువకులు 56 మంది కలిసి దుబాయ్ వారధి సంఘం ను ఏర్పాటు చేశారు.కాగ వీరు గ్రామంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల తోపాటు,సేవ కార్యక్రమాలకు ఆర్థిక చేయూత అందజేస్తున్నారు.దీనిలో భాగంగానే మృతుడు మధు కుటుంబానికి 10,000 పది వేలు ఆర్థిక సాయం అందజేసి తమ సేవ భావాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులను గ్రామస్తులు అభినందించారు.





## రామాజీపేట్ విద్యార్థులకు

# క్రీడా సామగ్రి పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలంలోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిజామాబాద్ కు చెందిన స్వచ్ఛంద సేవ కార్యకర్త ధనుంజయ యాదవ్ క్రీడ సామాగ్రిని అందజేశారు.పాఠశాల విద్యార్థులు క్రికెట్ ఆడెందుకు కావలసిన క్రీడ సామాగ్రిని ధనుంజయ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవకుని పాఠశాల అధ్యాపక బృందం నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్,ప్రతాప్ ,గ్రామ నాయకులు కోల రాజు,హరీష్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# బినామీ లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలి

## ఎం. గిరి (న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు)




ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బోనకల్ తాసిల్దార్ కి ప్రజావాణిలో మెమోరాండం ఇవ్వడం జరిగిందిమండల కేంద్రంలో ఉన్న మద్యం దుకాణాలలోఎమ్మార్పీ రేట్లు కంటే అధిక ధరలకు మద్యం అమ్మకాలు సాగిస్తూ పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతున్న సిండికేట్ ముఠామండల కేంద్రంలో నడుస్తున్న మూడు మద్యం దుకాణాల(వైన్స్)లో ప్రతి బాటిల్ పై 20 రూపాయలు అదనంగా గుంజుతున్నారని రిటైల్ హోల్ సేల్ కౌంటర్లు పెట్టి అధిక ధరలకు మద్యం విక్రయాలు సాగిస్తూ పేద మధ్యతరగతి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న బినామీ లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం మండలంలో పరిధిలో ఉన్న గ్రామాల్లో తిరిగి పరిశీలన చేయగా విచ్చలవిడిగా పగలు రాత్రి అనే తేడా లేకుండా బోనకల్ మండలంలో 263 బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ఇంత స్థాయిలో అక్రమాలు దోపిడి జరుగుతుంటే ఎక్సైజ్ శాఖ క్రింద అధికారులు కానీ పై అధికారులు కానీ కన్నెత్తి చూడకపోవడం దారుణమైన విషయంగా భావిస్తున్నాం ఈ బెల్టుషాపుల వల్ల నిత్యం గ్రామాల్లో ఘర్షణలు జరుగుతున్నాయి, ముఖ్యంగా మండల కేంద్రంలో ఉన్న మూడు వైన్స్ లో సిట్టింగ్లు పెట్టి మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు దానివల్ల నిత్యం గొడవలు ఘర్షణలు జరుగుతున్నాయి దాని మూలంగా ఒక హత్య జరిగింది లక్ష్మి వైన్స్ దగ్గర,, దసరా పండుగ రోజు కూడా రెండు గ్రామాలకు చెందిన యువకులకు మధ్య ఘర్షణ జరిగింది, జరగరానిది ఏదైనా జరిగితే సిండికేట్ వ్యాపారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం తక్షణమే వాటిని అరికట్టే విధంగా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాంఈ బినామీ సిండికేట్ ముఠా నాలుగైదు గ్రామాలకు కలిపి సెంటర్ ఏర్పాటు చేసుకొని అక్కడ నుండి కూడా మద్యం సప్లై చేస్తున్నారు గ్రామాల్లో జరుగుతున్న విచ్చలవిడి మద్యం దోపిడీ పై అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో సిపిఐ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మండల నాయకులు వెంకటేశ్వర్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లోఅన్నదానం




ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో మధిర వాస్తవ్యులు గాలి బాబు రావు కుమారుడు కీర్తిశేషులు గాలి సందీప్ జ్ఞాపకార్థం సందర్భంగా వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి మహెూన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన బాబురావు కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు సందీప్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గాలి బాబురావు కోనా మురళీకృష్ణ రాధాకృష్ణ కోనేటి శ్రీనివాసరావుజానకిరామ్ మరియు శ్రీనివాసరావు పాల్గొన్నారు. మధిర రెస్క్యూ టీం.ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి

# దాతృత్వం చాటుకున్న ఆర్కే ఫౌండేషన్



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

తేదీ 18-12-2024 రోజున ఉదయం 07.00 గంటల కంటే ముందు మధిర- మోటమర్రి రైల్వే స్టేషన్ లా మధ్యన కిలోమీటర్స్ .నెంబర్ 528/12-14 దిగువ మెయిన్ లైన్ రైలు పట్టాలపై వెళుతున్న డి ఎన్ కే ఐ గూడ్స్ రైలు బండి కింద పడి ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం విభరింతలపాడు గ్రామానికి చెందిన 60 సం గల కొత్త శ్రీనివాసరావు %వా/శీ%, ఈశ్వరయ్య, ఆర్థిక ఇబ్బందులు మరియు కుటుంబ కలహాలు కారణంగా ఆత్మహత్య చేసుకొని మరణించినాడు. ఇట్టి కేసును ఖమ్మం జి.ఆర్.పి. ఎస్ ఐ శ్రీ పి. భాస్కర రావు నమోదు చేయగా మధిర జి. ఆర్. పి. అవుట్ పోస్ట్ ఇన్చార్జ్ శ్రీ ఎస్. వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు శవాన్ని రైలు పట్టాల నుండి మధిర ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించడం జరిగింది.

# ప్రతి కుటుంబ సమగ్ర సమాచారాన్ని సేకరించాలి.

ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి)



సోమవారం, మెదక్ పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది సమగ్ర కుటుంబ సర్వే సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజల సహకారంతో సమగ్ర కుటుంబ సర్వే ప్రశాంతంగా కొనసాగుతుందని నిన్నటి వరకు,62.93% సమగ్ర కుటుంబ సర్వే నమోదయిందని 1,37, 673 కుటుంబాలకు.సమగ్ర సమాచారాన్ని సేకరించామని ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా ప్రతి కుటుంబం సమాచారాన్ని సేకరించిన సమాచార ఫార్మ్ లను గోప్యంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఈ ఐదు ఉచితంగా ఇవ్వండి చాలు - ధర్మ సమాజ్ పార్టీ పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పిస్తున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మరియు వివిధ ప్రజాసంఘాలుధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని పేదలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, ఒక ఎకరం సాగు భూమి, నాలుగు గదుల ఇల్లు అంద చేయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్య గారికి వినతి పత్రాన్ని అంద చేసిన అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పొదీల సాయిబాబా గా ర మాట్లాడుతూ రాష్ట్రంలో వందల సంక్షేమ పథకాలు అందచేసే బదులు పై ఐదు పథకాలు ఉచితంగా అందచేస్తే రాష్ట్ర%శీ% సుభిక్షంగా ఉంటుందని అన్నారు. అదనపు కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించిన వారిలో రాష్ట్ర కార్యదర్శి మేకల సుమన్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ కేడల ప్రసాద్ పటేల్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంచు రాజేందర్, దళిత బహుజన ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాదాసు సురేష్, ప్రముఖ గాయకుడు వల్ల%శీ%దాస్ ఏలియా, ధర్మ సమాజ్ పార్టీ నర్సంపేట కన్వీనర్ సంగాల శివ కృష్ణ, ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా ఇన్చార్జి ఠాగూర్ మహారాజ్, డి ఎస్పీ యువజన నాయకుడు దీక్షిత్ తదితరులు ఉన్నారు.

# కుల గణనతో అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

టీపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ సమగ్ర కుల గణన ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా టిపీసీసీ నాయకులు బట్టు జగన్ యాదవ్ ఇంటికీ వచ్చిన ఎన్యుమరెటర్ కి పూర్తి వివరాలు అందించారు.ఈ సంధర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఈ దేశానికి కుల గణన ఎక్సరే లాంటిదని కుల గణన చేపట్టాలని వారి మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర కుల గణన ప్రక్రియను ప్రారంబించారని కుల గణన ద్వారానే బడుగు బలహీన వర్గాలకు రాజకీయా ఆర్థిక మరియు సామాజిక న్యాయం దక్కుతుందని, సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు పెంచడానికి వెనకబడిన వర్గాలకు బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించడానికి కుల గణన అవసరం అన్నారు.మోడీ బిసి అని చెప్పుకుని ప్రధానమంత్రి అయ్యి ఓబీసీ లను వెనుకబాటుకు గురి చేశారు. తెలంగాణాలో కేసీఆర్ బిసిల రిజర్వేషన్లను 42 నుంచి 22 శాతం తగ్గించి రాజకీయంగా వెనుకబాటుకు గురి చేయడమే కాక నేటి కుల గణన సర్వే పైన బిజెపి మరియూ బీఆర్ఎస్ నాయకులు హిందువులను వేరు చేస్తున్నారని,సంక్షేమ పథకాలు తొలగిస్తారని తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజాలను భయాందోళనకు గురి చేస్తున్నారు. వీరి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మ వద్దని మీ కుటుంబ సభ్యుల పేరు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, కులం వివరాలు అందించి అధికారులకు సహకరించాలని కోరారు.

# భూమి లో వుండే వ్యవసాయ మిత్ర పురుగులు మరియు సూక్ష్మ జీవులు నశిస్తున్నాయి

డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్ ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



మండల పరిధిలోని కొలనూర్ ఓదెల గ్రామాల్లో వరి పంట కోసిన పంట క్షేత్రాలను పెద్దపల్లి డివిజన్ ఏ డి ఏ శ్రీనాథ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సోదరులు వరి పంట కోసిన తరువాత వరి కొయ్యలను నిప్పంటించి కాలుస్తున్నారు. దీని వలన, భూమి లో వుండే వ్యవసాయ మిత్ర పురుగులు మరియు సూక్ష్మ జీవులు నశిస్తున్నాయి అన్నారు. కొయ్యలు కాల్చడం వలన భూ కర్బన పదార్థం స్థాయి తగ్గడం తో పాటూ వాతావరణ కాలుష్యం ఏర్పడుతుంది అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.వరి కోత మెషీన్స్ ద్వారా పంట కోసేటపుడు వరి గంట మొదటికి కోయడం. వరి కోత ల తరువాత వరికొయ్యాలను నీరు పెట్టి కలియదున్ని ఎకారకు 50 కేజీ ల స్పప్ (సూపర్) మరియు 10-12 కేజీ ల యూరియా చల్లాడం ద్వారా వారి కొయ్యాలు 20-25 రోజుల్లో పూర్తిగా కుళ్లిపోయి తరువాత పంట కి మంచి పోషకాలు అందిస్తాయి. దీని వలన పంట కి అవసరం అయిన ఎరువుల వాడకం తగ్గి రైతు కి పెట్టుబడి తగ్గుతుంది అని అన్నారు. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఏ ఈ ఓ రాకేష్ సంధ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోనస్ తో పాటు ధాన్యం చెల్లింపులు షురూ. హర్షం వ్యక్తం చేస్తున్న రైతన్నలు.

ఎన్నడూ లేని విధంగా అతి త్వరగా ధాన్యం కొనుగోలు డబ్బులు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. జిల్లాలో అత్యంత వేగంగాకొనుగోలు ప్రక్రియ.రైస్ మిల్స్, ధాన్యం దిగుమతి,సమగ్ర కుటుంబ సర్వే , దాన్యంకొనుగోలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి.ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి):





కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్స్, సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,మెదక్ జిల్లాలో సన్న వడ్లకు రైతులకు బోనస్ చెల్లింపు మొదలుకాబడినదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు,సోమవారం మెదక్ జిల్లాలో కౌడిపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి ధాన్యం కొనుగోలు రైస్ మిల్స్ సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 490 కొనుగోలు కేంద్రాలకు గాను ఇప్పటివరకు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు, జిల్లాలో సన్న వడ్లకు1,280 క్వింటాళ్ల ధాన్యం, కొనుగోలుగాను,శంకరంపేట ఆర్ మండలం గవ్వల పల్లి గ్రామం, శివంపేట మండలం, తిమ్మాపూర్ గ్రామం, తూప్రాన్ పరిధిలో గుండ్రెడ్డి పల్లి గ్రామాలకు సన్న వడ్లకు 6, లక్షల 40 వేల రూపాయలు బోనస్ రిలీజ్ చేయడం జరిగిందని అన్నారు.ఎన్నడూ లేని విధంగా ధాన్యం అమ్మిన రైతులకి అతి తక్కువ కాలం లోనే చెల్లింపులు జరగడం తో రైతులు ఆనంద పడుతున్నారు,మిల్లర్స్ ధాన్యం కొనుగోలు ద్వారా రవాణా చేసిన ధాన్యానికి దిగుమతి చేసుకొని త్వరిత గతిన చర్యలు చేపట్టాలన్నారు.రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మద్దతు ధరతో కొనుగోలు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు,అహర్నిశలు కాయకష్టం చేసి ఏ రోజు వచ్చిన ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగేలా.. అదే విధంగా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను %శీఎజూం% లో అప్పటికప్పుడు నమోదు అయ్యేలా తగు ఆదేశాలు ఇచ్చామన్నారు జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి.. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పర్యవేక్షణ చేస్తున్నారన్నారు,జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా నిన్నటి వరకు 1, లక్ష 37, వేల 673 కుటుంబాలకు సర్వే నిర్వహించామని,62.93% శాతంగా నమోదు అయిందన్నారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కౌడిపల్లి తాసిల్దార్, సంబంధిత కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సమగ్ర కుటుంబ సర్వే ఎనిమరేటర్లు, మిల్లర్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం

## 205 కోట్లను విడుదల చేస్తూ జీవోజారీ చేసిన ప్రజా ప్రభుత్వం..

హైదరాబాద్ తర్వాత రెండో రాజధాని గా వరంగల్ నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి.. మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో ముందడుగు వరంగల్ వాసుల చిరకాల స్వప్నం నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు...ఈ నెల 19న పనులు ప్రారంభించనున్న గౌరవ సీఎం రేవంత్ గారు..



సీఎం రేవంత్ రెడ్డి గారికి వరంగల్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు..వరంగల్ జిల్లా....తేది:-18-11-2024... ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:మామునూర్ ఎయిర్పోర్ట్ ప్రాంగణం నందు నిన్న గౌరవ సిఎం రేవంత్ రెడ్డి గారు 205కోట్ల రూపాయల నిధులతో మరియు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయానికి 32కోట్ల నిధులతో జివో జారీచేసిన శుభసందర్భంగా నేడు సిఎం గారి చిత్రపటానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య వరంగల్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ మరియు వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో కలసి పాలాభిషేకం చేసిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ:- మామునూరు ఎయిర్ పోర్టు కు మరో కీలక ముందడుగు పడిందని వరంగల్ వాసుల చిరకాల స్వప్నం త్వరలో నెర వేరనుందని, గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు అన్నారు. ఎయిర్ పోర్ట్ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం 205 కోట్లను విడుదల చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ జీవో జారీ చేసిందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే నాగరాజు గారు కృతజ్ఞతలు తెలిపారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించిన డిజైన్లతో కూడిన డీపీఆర్‌ను వేగంగా సిద్ధం చేయాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఆర్ అండ్బీ శాఖ లేఖ కూడా రాసిందని వెల్లడించారు. మామునూర్ విమానాశ్రయ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిధి ఒప్పందాన్ని జీఎమ్మార్ సంస్థ విరమించుకుందని, ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉందని, కొత్తగా సేకరించే 253 ఎకరాల భూమిని రన్ వే విస్తరణకు, నెవిగేషనల్ ఇన్‌స్ట్రూమెంట్ ఇన్‌స్టాలేషన్ విభాగాల కోసం నిర్మాణాలకు, ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్), టెర్మినల్ బిల్డింగ్ కోసం వినియోగించినట్లు ఎమ్మెల్యే నాగరాజు గారు తెలిపారు. వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, హైదరాబాద్ తర్వాత రెండో రాజధాని వరంగల్ నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. అందుకు 2050 వరంగల్ మాస్టర్ ప్లాన్ రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. నగరం చుట్టూ రీజనల్, ఔటరు, ఇన్నర్, కనెక్టెడ్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో పాటు చెరువులు, నాలాల పునరుద్ధరణ వేగవంతం జరుగుతుందని దీంతో వరంగల్ నగరంతో పాటుగా.. చుట్టూ ఉన్న 19 మండలాలు, 181 గ్రామాలకు మహర్దశ పట్టనుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, అలాగే ప్రత్యేక చొరవ చూపించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మరియు వరంగల్ ఎంపీ కడియం కావ్య గారికి మరియు ప్రభుత్వానికి, అధికారులకు స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీకేఆర్ నాగరాజు గారు ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు...

# విద్యార్థుల్లో చదవాలన్న ఆకాంక్ష కల్పించాలి

గొప్ప లక్ష్యాలను రోజూ మననం చేసుకోవాలిజిల్లెలగూడ ప్రభుత్వ బడిలో కేఎల్ఆర్చిన్నారులకు స్టీల్ సామాను వితరణ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 18 చిక్కిరి శ్రీకాంత్





విద్యార్థులు పెద్ద లక్ష్యాలను పుస్తకాల్లో రాసుకుని రోజూ మమనం చేస్తూ... ఆ దిశగా కష్టపడితే గమ్యం చేరుకోవచ్చని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేటు, గ్లాస్, స్పూన్ సహా ఇతర స్టీల్ వస్తువులను అందజేశారు. దళిత సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిచ్చెన్నగారు హాజరయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... బాలాపూర్ మండలంలో టీచర్ల కొరత తీర్చేందుకు 30 మంది విద్యా వాలంటీర్లను తన కేఎల్ఆర్ ట్రస్టు ద్వారా ఇస్తానని హామీ ఇచ్చారు.ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో లీడ్ ఇండియాను స్థాపించి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువు పట్ల ఆసక్తి, ఆకాంక్ష పెరిగేలా చేశామన్నారు. మంచి విద్యతో ప్రపంచాన్ని జయించే శక్తి, పేదరికం పోగొట్టే శక్తి వస్తుందని పిల్లల్లో ప్రేరణ నింపారు కేఎల్ఆర్ .త్వరలో లీడ్ ఇండియా ద్వారా సర్కారు బడుల్లోనూ కెఎల్ఆర్ ట్రస్ట్ లీడ్ ఇండియా ద్వారా స్కిల్ ట్రైనింగ్ ఇస్తామని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు.దక్షిణ మధ్య రైల్వే మాజీ ఉన్నతాధికారి అప్పికట్ల ప్రశాంత్ భూషన్ సహా కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, హైస్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగాసనంలో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్న తడక శంకర్ గౌడ్

వృత్తి పోలీస్,ప్రవృత్తి యోగ మాస్టర్ ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 18




హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన తడక శంకరయ్య చిన్నప్పటి నుండి కరాటే,యోగ,సంస్కృత కార్యక్రమాలపై మక్కువగా ఉండేవాడు. రైతు కుటుంబం నుండి కష్టపడి పోలీస్ ఉద్యోగం సాధించి పదిమందికి సేవ చేయాలనే లక్ష్యంతో తనకిష్టమైన యోగ నేర్చుకుని ఈరోజు యోగా మాస్టర్ గా ఎదిగారు.ఆదివారం హైదరాబాదులోని అనురాగ్ యూనివర్సిటీలో నేషనల్ యోగాసనా చాంపియన్షిప్ 2024లో ఇండియన్ యోగాసనా స్పోర్ట్స్ ఫెడరేషన్ నిర్వహించిన ఆదియోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ యోగధికులకు పథకాలు, ఛాంపియన్ ఆఫ్ ద ఛాంపియన్ గా పెద్దకోడపాక గ్రామనికి చెందిన తడక శంకరయ్య గౌడ్ తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్,41-50 వయసుల విభాగంలో బంగారు పతకం కైవసం చేసుకున్నారు.అదేవిధంగా గత నెలలో జరిగిన తెలంగాణ యోగ స్టేట్ చాంపియన్షిప్ లో మొదటి బహుమతి బంగారు పథకం సాధించారు.పంజాబ్, నాగపూర్ నేషనల్ పోలీస్ స్పోర్ట్స్ పాల్గొన్నారు. పలువురికి యోగ గురువుగా సేవలందిస్తూ గ్రామానికి పేరు తీసుకురావడంతో గ్రామ ప్రజలందరూ తడక శంకరయ్యను అభినందించారు.

# ఎస్పీ ప్రజావాణి లో 7 ఫిర్యాదులు

జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి జిల్లా ప్రజా గొంతుక




వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 7 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలియజేశారు ప్రజావాణిలో మొత్తం 07ఫిర్యాదులు 6,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు1, పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# స్వయంగావెళ్లి భూములు క్షేత్ర పరిశీలనచేసిన కేఎల్ఆర్

గ్రామస్తులందరితో ఉదయమే రచ్చబండ కార్యక్రమం జెన్నాయిగూడ గ్రామస్తులు మరియు పెద్దలు హర్షం వ్యక్తం చేశారు ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 18 చిక్కిరి శ్రీకాంత్





దశాబ్దాలుగా ప్రభుత్వ భూమిగా ఉన్న జెన్నాయిగూడ గ్రామాన్ని సందర్శించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.ఇవాళ ఉదయమే గ్రామానికి వెళ్లి రచ్చబండ కార్యక్రమం స్థానికులతో నిర్వహించారు.20 ఏళ్లుగా ఉన్న భూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.తరతరాలుగా వస్తున్న 38ఈ లో ఉన్న 62 ఎకరాల్లో హెచ్ఎండిఏ లేఅవుట్ చేసి ఎవరికి ఎంత చెందాలో అంతా ప్లాట్లు ఇస్తామన్నారు లక్ష్మారెడ్డి.గ్రామకంఠంగా ఊరి చుట్టూ బౌండరీ ఏర్పాటు చేసి అమ్మకాలు / కొనుగోళ్లు జరిగేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కిచ్చెన్నగారు చర్చించారు.దీనిపై జెన్నాయిగూడ గ్రామస్తులు, పెద్దలు హర్షం వ్యక్తం చేశారుదశాబ్దాలుగా గత పాలకుల చుట్టూ తిరిగినా... న్యాయం జరగలేదని మహిళలు వాపోయారు. కేఎల్ఆర్ వచ్చాక తప్పకుండా న్యాయం జరుగుతుందని గ్రామపెద్దలు భరోసా ఇచ్చారు.త్వరలోనే రెవెన్యూ, పంచాయతీ శాఖ, టీజీఐసీసీ అధికారులు సందర్శించి న్యాయం చేస్తారని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల, జెన్నాయిగూడ గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు పెద్దపల్లి మండలం పెద్ద కల్వల గ్రామానికి చెందిన అర్నకొండ నర్సయ్య తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన ఎం.శ్రీకాంత్ తన తండ్రి రామయ్య కు అనారోగ్యం ఉంటే తన ఊరిలోని డాక్టర్ కు చూపిస్తే ఇంజక్షన్ చేయడం వల్ల కాలు స్పర్శ, నడక కోల్పోయారని, కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేస్తే 26 వేల ఖర్చు జరిగిందని, ఆర్.ఎం.పి డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.రామగిరి మండలం, కల్వచర్ల గ్రామానికి చెందిన కుర్రొళ్ళ వాడ వీధి సభ్యులు కుర్రొళ్ళ వాడ సందులో తాత ముత్తాతల నుంచి ఉన్న దారిని సదానందం అనే వ్యక్తి మూసివేస్తూ అడ్డంగా గోడ కడుతున్నాడని, దీనివల్ల దాదాపు 15 కుటుంబాలకు దారి ఉండదని, దీనిని నివారించేలా చూడాలని కోరుతూ దాకా వస్తే చేసుకోగా రామగిరి తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం.

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ప్రతినిధి:



400 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి అన్నారు ఈ సందర్భంగా 400 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన జీవోలను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి వరాల జల్లు కురిపిస్తున్నారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల స్టేషన్ఘన్పూర్ అభివృద్ధి నోచుకోలేదని విమర్శించారు నియోజకవర్గ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి చూపించారు ప్రధానంగా నియోజకవర్గానికి మంజూరైన దాదాపు 150 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులను డిసెంబర్ నెలల్లో ముఖ్యమంత్రి చేతుల మీదగా ప్రారంభించ పోతున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జనరల్ గురుకులాలు అన్నింటిని కలిపి ఒకే చోట సమీకృత సముదాయంగా నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కాంప్లెక్స్ ను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చింది అని అన్నారు అదేవిధంగా ఘనపూర్ మండల కేంద్రానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటుకు మంజూరు వచ్చిందని అన్నారు ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు స్టేషన్ఘన్పూర్ నుండి నవాబుపేటకు వెళ్లే కాలువ పనులతో పాటు నష్కల్ నుండి పాలకుర్తి కి వెళ్లే కాల్వ పనులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు త్వరలోనే స్టేషన్ఘన్పూర్ ను మున్సిపాలిటీగా అప్ గ్రేట్ చేసుకోవడం జరుగుతుందని అన్నారు పలు మండలాలో 26 కోట్లతో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించబోతున్నట్లు వెల్లడించారు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిన నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి త్వరలోనే పనులను ప్రారంభిస్తామని అన్నారు నియోజకవర్గంలో 300 కోట్లతో రోడ్లను అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా మారగాని కృష్ణ నియామకం


ప్రజా గొంతుక/ కేసముద్రం /నవంబర్/ 18



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ గా కేసముద్రం స్టేషన్ కు చెందిన మారగాని కృష్ణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు రాష్ట్ర న్యాయ సంబంధాల శాఖ కార్యదర్శి ఆర్.తిరుపతి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాదంగ్ పేట్, షాద్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లకు హైకోర్టు న్యాయవాదిగా ఆయన వ్యవహరించనున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2005నుంచి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాద వృత్తి లో కొనసాగుతున్నారు. స్టాండింగ్ కౌన్సిల్ గా నియామకం కావడం పట్ల పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఫార్మసిస్టులకు మరియు స్టాఫ్ నర్స్ లకు అవగాహన....డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాలను 18 నుండి 24 నవంబర్ పురస్కరించకుని సోమవారం సమగ్ర జిల్లా అధికారుల సముదాయము పెద్దపల్లి లోని సమావేశ మందిరం నందు మెడికల్ ఆఫీసర్లకు ఫార్మసిస్టులకు మరియు స్టాఫ్ నర్స్ లకు అవగాహన కార్య క్రమమును నిర్వహించడం జరిగినదని డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,అంటీ–మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏఎంఆర్ అనగాసూక్ష్మజీవులు బ్యాక్టీరియా, వైరస్లు, ఫంగస్, పరాన్నజీవులు ఇన్ఫెక్షన్లను నయం చేయడానికి ఉపయోగించే మందులకు నిరోధకతను పెంచుకోవడాన్ని అంటీ–మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏఎంఆర్ అంటారు అని అన్నారు.ఏఎంఆర్ రకాలు:బ్యాక్టీరియల్ రెసిస్టెన్స్ (ఉదా: ఎంఆర్ఎస్ఎ, టీబీ)వైరల్ రెసిస్టెన్స్ (ఉదా: హెచ్ఐవీ, ఇన్ఫ్లుయెంజా)ఫంగల్ రెసిస్టెన్స్ (ఉదా: క్యాండిడా)పరాన్నజీవుల నిరోధకత (ఉదా: మలేరియా)ఏఎంఆర్ కారణాలు:అంటీమైక్రోబియల్స్ వినియోగం ఎక్కువగా ఉండటంసరిపడని మోతాదు మరియు చికిత్స కాలంకొత్త అంటీమైక్రోబియల్స్ అభివృద్ధి లేకపోవడంఇన్ఫెక్షన్ నియంత్రణ పద్ధతులు మొదలగునవి ఉంటాయని అన్నారు. ఈ సమస్య నివారణకు సరైన ఆంటీ మైక్రోబియల్ లను వాడడం, టీకాల కార్యక్రమం, ఇన్ఫెక్షన్ల నివారించే కార్యక్రమం మరియు స్టీవార్డ్ షిప్ ప్రోగ్రాములు మరియు ఆంటీ మైక్రో బియాల్ పైన రీసెర్చ్ మరియు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుచున్నవి అని అన్నారు అందుకే వీటి పైన ప్రాథమిక వైద్యములో భాగస్వాములైన డాక్టర్లు ఫార్మసిస్టులు మరియు స్టాఫ్ నర్స్ లకు సోమవారం అవగాహన కల్పించామని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి సుధాకర్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ టీబి డాక్టర్ బి కిరణ్ కుమార్ ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ ఇమ్మ్యూనైజేషన్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కటింగ్ లేకుండా ప్రతి గింజకు మద్దతు ధర చెల్లిస్తాం ఎమ్మెల్యే విజయరమణా రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






పెద్దపల్లి మండలం,రాంపెల్లి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్ను సోమవారం రోజున స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సన్న వడ్లు సాగు చేసుకున్న రైతులకు క్వింటాలుకు 500 బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వానకాల పంటకు రైతులకు క్వింటాలకు 500 బోనస్ రైతుల అకౌంట్ లో డబ్బులు జమ చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడుతున్న కూడా ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. రైతుల ఖాతాలో బోనస్ పడడం ప్రారంభమైందని రైతులెవరు అదేర్య పడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందన్నారు.రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు.రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అలాగే ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేసే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. నాణ్యమైన నిర్ణీత మ్యాచరు 17 తో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు కొంది నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఏలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రామిడి నర్సింహా రెడ్డి, సంపత్ రావు,మాజీ సర్పంచ్ కనపర్తి ప్రభాకర్ రావు,గన్నమానేని తిరుపతి రావు మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు మరియు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయవద్దు... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

తేమ శాతం ప్రకారం పత్తి పంటకు మద్దతు ధర చెల్లింపు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగజేయకుండా నాణ్యమైన పత్తిని మద్దతు ధర పై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిన్నింగ్ మిల్లులో పత్తి రైతులు తమ యొక్క పత్తిని సిసిఐ కు అమ్ముకునే విధానంలో కంప్యూటర్ సాఫ్ట్వేర్, జిన్నింగ్ ప్రాసెస్, జిన్నింగ్ మిల్లులో గల పత్తి స్టాక్స్ విచారించి తెలుసుకున్నారు. పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, జిన్నింగ్ మిల్లులో మంచినీరు, టాయిలెట్లు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి పంట 8 శాతం తేమ ఉంటే క్వింటాళ్ల 7521 రూపాయల మద్దతు ధర వస్తుందని, 8 నుంచి 12 శాతం వరకు పెరిగే ఒక్కో శాతానికి 75 రూపాయల చొప్పున క్వింటాళ్లకు మద్దతు ధర తగ్గించడం జరుగుతుందని, 12 కంటే ఎక్కువ తేమ శాతం ఉంటే కొనుగోలు చేయబోమని కలెక్టర్ తెలిపారు. పత్తి రైతులందరూ తమ యొక్క పత్తి తేమ శాతం 8 నుంచి 12 లోపు ఉండే విధంగా చూసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, మంచి పత్తి చెడు పత్తి కలవకుండా వేర్వేరుగా తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మనోహర్, సిసిఐ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలి.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి. పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం. (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పది నెలలు గడుస్తున్నా నేటికీ విద్యారంగ సమస్యల మీద దృష్టి పెట్టకపోవడం, విద్యాశాఖ కు ప్రత్యేక మంత్రిని కేటాయించడం లేదని తద్వారా గత కొద్ది సంవత్సరాల నుంచి విద్యా రంగంలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి ఉందని పేర్కొన్నాడు. ఐదు సంవత్సరాల నుంచి పేద విద్యార్థులకు న్యాయబద్ధంగా రావలసిన ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తుందన్నారు. దీనితో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. రియంబర్స్మెంట్ రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను బలవంతంగా ఫీజులు కట్టెల ఒత్తిడి చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాయన్నారు. రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల కాకపోవడంతో స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ మీద ఆధారపడి నడుస్తున్న చిన్న తరహా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మూతకు గురవుతున్నాయన్నారు. కొన్ని బడా డిగ్రీ కళాశాలలు నాన్ దోస్తు కాలేజీలుగా అవతరించి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు.ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యా విధానం అంతా కార్పొరేట్ల కబంధహస్తాల్లోకి పోయిందని దీంతో డిగ్రీ విద్య కూడా కార్పొరేట్ల వశమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇదే జరిగితే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. ఒకపక్క ఏడాది పాలనకు ముందే ఉత్సవాలకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మాత్రం మొండి చేయి చూపిస్తుందన్నారు. వెంటనే రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ గురుకుల హాస్టల్ లో సమస్యలు పరిష్కరించే నాధుడే కరువయ్యారన్నాడు. హాస్టల్ విద్యార్థులకు మెస్ ,కాస్మోటిక్ చార్జీలను పెంచామని అంటున్న అవి కూడా సరిపోవని వాటిని డబుల్ చేయాల్సిన అవసరం ఉందని అన్నాడు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థలు కళాశాలలు, యూనివర్సిటీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని కట్టడి చేయాలన్నారు. నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులను, మెట్రోపాస్ లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థులు చదువులతో పాటు సామాజిక స్పృహను కలిగి ఉండి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పి.డి.ఎస్.యు నాయకులు కె. శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, మహేష్,పవన్, జీవన్ గణేష్, నవీన్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కులాల వారిగా జనాభా లెక్కల సేకరణకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలి మారం శ్రీనివాస్, కోల జనార్ధన్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: నవంబర్ 18:





బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, టీఎస్ జేఏసీ చైర్మన్ కోల జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజ్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో తెలియజేశారు. దేశవ్యాప్తంగా కులాల వారిగా జనాభా లెక్కల సేకరణకు కాంగ్రెస్ పార్టీనే పూర్తి బాధ్యత వహించాలని తెలియజేశారు.రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా కుల గణనపై కులాల వారిగా జనాభా లెక్కలు సేకరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రచురించిన మేనిఫెస్టోలో బీసీ లకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పనకు ప్రతిజ్ఞ వ్యక్తం చేయడం, బీసీలకు విద్య, ఉపాధి, ప్రభుత్వ ఉద్యోగాల్లో సముచిత హక్కులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామన్న వాగ్దానాలు ప్రస్తావనకు వచ్చాయి.కుల గణన – సమాజ మార్గదర్శకం కులాల వారీగా జనాభా లెక్కల సేకరణ అనేది బీసీ సమాజాన్ని ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ రంగాల్లో ముందుకు తీసుకపోవడంలో ప్రధాన భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. వారు చెప్పినట్లుగా, బీసీల శ్రామిక దోపిడీకి గురైన చరిత్రను అరికట్టే మార్గం కుల గణనే అని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వంపై భారంకేంద్ర ప్రభుత్వం వచ్చే జనాభా లెక్కల సేకరణలో కులాల వారీ గణనకు ప్రాధాన్యత ఇవ్వాలని మారం శ్రీనివాస్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ బాధ్యతను చేపట్టి దేశవ్యాప్తంగా కుల గణన అమలు చేయాలని పిలుపునిచ్చారు.రాజకీయ దార్శనికతరాజకీయ, న్యాయ వ్యవస్థల్లో ఇప్పటికీ కొనసాగుతున్న కుల వ్యవస్థను ఎదుర్కొని, బీసీల ఆత్మవిశ్వాసాన్ని పెంచడం కాంగ్రెస్ పార్టీ కర్తవ్యం అని జనార్ధన్ గౌడ్ చైర్మన్ టిఎస్ జేఏసీ నేతలు అభిప్రాయపడ్డారు.ఈ క్రమంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ హక్కుల కోసం కట్టుబడి ఉన్నారన్న నమ్మకంతో, బీసీ నాయకత్వం, బీసీ ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం పై ఇంకా మరింత ఒత్తిడి తీసుకురావాలని బీసీ జేఏసీ పత్రికా ద్వారా సూచించారు.

## విద్యార్థుల కు అండగా నిలిచిన హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ

కూకట్ పల్లి ప్రజా గొంతుక



కూకట్ పల్లి నియోజకవర్గం అల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒంటరి తల్లి,తండ్రుల (సింగిల్ పేరెంట్) గల విద్యార్థులకు హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ సంస్థ అండగా నిలిచింది.సోమవారం పాఠశాలలోని పది మంది పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు ను హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ సభ్యులు స్కూలు ప్రధానోపాధ్యాయురాలు, రాధా పద్మజ కు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఎనిమిది సంవత్సరాలుగా నిరంతరంగా కొనసాగిస్తున్న సొసైటీ అధ్యక్షులు టి విజయ్ కుమార్ ను దాత సాయి సంజీవని జనరిక్ మెడికల్ వై.శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మోహన్,ఉపాధ్యాయులు రామ్ రెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:18



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండలంలో ఇండ్లకోటయ్యగూడెం బొక్కమంతలపాడ్ , నందికొండవారిగూడెం గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన్ని ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభిచిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవెల్లి రంగశాయి రెడ్డి ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్ రెడ్డి టిపిసిసి డెలికేట్ సభ్యులు మంగి శివమారయ్య మాజీ జడ్పీటీసీ సలహాదారుడు నదికొండ మట్టారెడ్డి యడవెల్లి నరేందర్ రెడ్డి అంకతి వెంకటరమణ మేరెడ్డి వెంకటరమణ అంకతి కృష్ణయ్య పోకల కృష్ణయ్య మార్తి సురేందర్ రెడ్డి రైతులు తదితరుల పాల్గొన్నారు.

## బాలల రక్షణ మరియు సంరక్షణ పైన అవగాహన...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో రాఘవాపూర్ లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో అవేర్నెస్ కార్యక్రమం చేయడం జరిగిందని ఇందులో భాగంగా పెద్దపెల్లి జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ కల్పన బాలల రక్షణ మరియు సంరక్షణ పైన అవగాహన కల్పించారు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 బాల్యవివాహాలు మరియు బాల కార్మికులు మరియు లైంగిక వేధింపులు మైనర్ ప్రేమ వివాహాలు మొబైల్ వాడకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ హనుమంతు మరియు టీచర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అరవింద్ మెడికల్ షాప్- క్లినిక్ ను ప్రారంభించిన మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



గుర్రంపోడు మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన అరవింద్ మెడికల్ షాప్%ం% క్లినిక్ ను సోమవారం గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు.అరవింద్ మెడికల్ షాప్ ప్రొప్రైటర్ అరవింద్ మాట్లాడుతూ.. మావద్ద అన్ని రకముల బ్రాండెడ్ కంపెనీ మందులు తక్కువ ధరలకు లభిస్తాయని అదేవిధంగా క్లినిక్ లో కూడా పేషెంట్లకు వైద్య సదుపాయం కలదని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, స్థానిక మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా,ఊట్లపల్లి మాజీ సర్పంచ్ మదర్ష,స్థానిక నాయకులు రావుల సైదులు(ఆర్.ఎస్)గౌడ్ స్వామి,షేక్ సయ్యద్ మియా,వందనపు లక్ష్మయ్య,వెలుగు వెంకటాద్రి, మునగాల నరసింహ,రావుల నరసింహ గౌడ్ స్వామి,రావుల శ్రీనివాస్ గౌడ్(టీ.ఎస్)తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు సజావుగా నిర్వహించాలి: రైతుల కోసం కృషి

ప్రజా గొంతుక /షాద్ నగర్/ఫరూక్ నగర్ రూరల్ (ఎలికట్ట):





రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, మరియు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఫరూక్ నగర్ వ్యవసాయ శాఖ అధికారి నిశాంత్ కుమార్ పలు సూచనలు చేశారు.ప్రధాన సూచనలు:1. తాలు, తరుగు పేరుతో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.2. ధాన్యం నాణ్యత ప్రమాణాల ప్రకారం మాత్రమే కొనుగోలు నిర్వహించాలి.3. రైతు ఖాతాలో నేరుగా డబ్బులు జమ చేయడం ద్వారా పారదర్శకతను పెంచాలి. వారి సందర్శన:నిశాంత్ కుమార్ మండలంలోని ఎలికట్ట గ్రామం సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో రైతుల కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని, వీటిని నిర్ధారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.వారి సూచనలు:సన్నరకం మరియు దొడ్డురకం వరిధాన్యాన్ని విడివిడిగా సేకరించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు.ధాన్యం తేమ శాతం 17% లోపు ఉంటే, గ్రేడ్ రకం కోసం రూ. 2320/-, సాధారణ రకం కోసం రూ. 2300/- చెల్లిస్తామని, అదనంగా రూ. 500/- రైతుల ఖాతాలో జమ చేస్తామని స్పష్టంచేశారు.గన్నీబ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండాలని తెలిపారు.రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలి.వెంట ఉన్న అధికారులు:ఈ పర్యటనలో ఫాక్స్ సీఈఓ రఘునందన్, ఏఈవో తేజ్ కుమార్, హరికృష్ణ, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.నిర్వహణ ప్రాముఖ్యత:ఈ చర్యలు రైతుల సమస్యలను తగ్గించడంతో పాటు, ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేయడంలో కీలకమవుతాయని నిశాంత్ కుమార్ తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయా కేంద్ర నిర్వాహకులకు సూచించారు.

## తిరుమల శ్రీవారి సేవలో జంగా రాఘవ రెడ్డి ఫ్యామిలి

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



తెలంగాణ ఆయిల్ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు ఉదయం శ్రీవారికి తన చిన్న కుమార్తె డాక్టర్.నిఖితా రెడ్డి అవినాష్ రెడ్డి నూతన దంపతులు భావన రెడ్డి వివేక్ దంపతులు ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించారు అనంతరం ఉదయం 8.30గంటలకు వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి జంగా సుజాత- రాఘవ రెడ్డి దంపతులతో పాటు రాఘవ రెడ్డి వియ్యంకులు వెంకట్ రెడ్డి (రిటైర్డ్ ఎ.ఎస్.పి రమా దేవి దంపతులుశ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనానికి వెళ్లిన చైర్మన్ రాఘవ రెడ్డికి టీడీఈవో అధికారులు స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు

## గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి సూపర్ బోల్ ఫ్లష్ క్షేత్ర స్థాయిలో పదర్శన





ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 18:

మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం మహంకాళివాడ గ్రామంలో మానూశెట్టి శంకర్ పంట సేను లో గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ఫ్లష్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలించినారు.ఈ కార్యక్రమంకి కంపెనీ ప్రతినిధి సేల్స్ ఆఫీసర్ ఎస్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో చూట్టూ పక్కల గ్రామాలోని 132 మంది రైతులతో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి జీ కె సూపర్ బోల్ ఫ్లష్ అనే రకం ఏపుగా పెరిగి ఎక్కువ కొమ్మలు కలిగి వుండి,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో రసం పీల్చు పురుగుల నుండి సమర్ధ వంతముగా తట్టుకోనే శక్తితో,ప్రతి కూల పరిస్థితిలోను తట్టుకోని మరల మరలా గూడపూత కాయలు వచ్చే లక్షణాలు కల్గివుంటుంది,వర్షా ధారము,నీటీపారుదల క్రింద సాగుకు అనువైనది,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో వుండటం వల్ల ప్రతి తియడం సులువు,ఇలా వుండటం వల్ల రైతులకు ఎక్కువ లాభం అని తెలిపారు.అంతేకాకుండా క్షేత్రశాల ప్రదర్శనకు వచ్చిన రైతులు చాలా బాగుంది మా సీడ్స్ రకం మాకు కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి డీలర్స్ కీర్తన్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## వీఆర్వో బిక్షపతి కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్శ



ప్రజా గొంతుక/ కేసముద్రం /నవంబర్/ 18

కేసముద్రం విలేజ్ కి చెందిన వెంకన్న,(కీ.శే సత్యం),వీఆర్వో బిక్షపతి ల మాతృమూర్తి జవ్వాజి లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట కీర్తి సుధాకర్ ఉట్కూరి రాజు, జనగాం వెంకట్,సముద్రాల మల్లయ్య,కీర్తి రజిని, డొనికల రాజు,రవి జగదీష్,పబ్బతి ప్రశాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ జామ్ నివారణకు దుకాణాల తొలగింపు

చేవెళ్ళ, నవంబర్ 18 ప్రజా గొంతుక :








హైదరాబాద్-బీజాపూర్ హైవే వెంబడి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన చిన్న వ్యాపార దుకాణాలు, హెూటల్స్ వల్ల రోజు రోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు స్థానిక అధికారులు చర్యలు చేపట్టారు.సోమవారం స్థానిక సిఐ భూపాల్ శ్రీధర్, ఎస్ఐ సంతోష్ రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, గ్రామ సెక్రటరీ రవీందర్ సమన్వయంతో దుకాణాల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు.సమస్య:ప్రధాన రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన కొబ్బరి బిండాలు, పూల దుకాణాలు, ఫ్రూట్ షాప్లు, హెూటల్స్, టీ స్టాల్స్, టిఫిన్ సెంటర్లు, కూరగాయల షాపుల వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. కొనుగోలుదారులు రోడ్డుపై వాహనాలు నిలపడంతో ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి.పరిష్కారం:చేయబడిన ఈ తొలగింపు చర్యలు ఉదయం 10 గంటల నుండి ప్రారంభమై అంబటీల వరకు కొనసాగాయి. స్థానిక పంచాయతీ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముఖ్యత:ఈ చర్యల ద్వారా ట్రాఫిక్ సమస్యను తగ్గించడమే కాకుండా, వాహనదారులకు మెరుగైన ప్రయాణ అనుభవం అందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి చర్యలు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన జీవనశైలిని కల్పించడంలో కీలకమని భావిస్తున్నారు.

## ఎమ్మెల్యే మేఘన్న చేయూత

ప్రజా గొంతుక పెబ్బేర్






వాడ మన్నెం దశదినకర్మ ఖర్చుల నిమిత్తం భార్య కు 5000/-రూ పంపించిన మన ఎమ్మెల్యే తుడి మేఘరెడ్డి శాఖాపూర్ గ్రామంలో వాడ మన్నెం మరణించిన విషయని గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకొని దశ దినకర్మ కు వనపర్తి శాసనసభ్యులు తుడిమెగా రెడ్డి స్పందించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూవారికీ దశ దిన కర్మకు ఖర్చునిమిత్తం 5000రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా వారి కుటుంబానికి అందజేయాలని తెలియజేశారు కార్యక్రమంలో కావాలి గోవింద్ నాయుడు, గొల్ల రామకృష్ణ సీనియర్ నాయకులు,ఉప్పరి కృష్ణయ్య,కడుకుంట్ల శ్రవణ్, సంద ఈశ్వర్,సింగల్ విండో వైస్ చైర్మన్ ఆంజనేయులు, సంద కేశవులు,వాడరవి, మంగలిసాయి,ఇతరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ,వైద్యం, ఉపాధి, భూమి ఇల్లు, ప్రజలకు ఉచితంగా అందించాలి



ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్: 18

నల్గొండ జిల్లా కలెక్టర్ కి "విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి" అనే ఈ 5 డిమాండ్ లను ప్రజలకు ఉచితంగా అందించాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాంబాబు జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ జిల్లా కో కన్వీనర్ కృష్ణ యాదవ్ శంకర్ జగన్ గిరి ఎల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు నరేష్ వంశి మరియు మండల అధ్యక్షులు%ం%కన్వీనర్ సుధాకర్ లింగయ్యన్ పరమేష్ వెంకటేష్ రవి రమేష్ నరేష్ వివిధ మండల నాయకులు మల్లికార్జున్ రాము శివన్ శ్రీకాంత్ బిక్షం చిరంజీవి సాయి నరేందర్ వెంకటేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి.

ఎస్ఎఫ్ఐ కెవిపిఎస్ టీజీఎస్ సంఘాల కలెక్టర్ వినతిపత్రం అందజేసినారు
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175కోట్ల రూ ఫీజులను విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తినడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలలో సోషల్ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల సహకారంతో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద 19,000మంది దళిత పిల్లలు, 6000 మంది గిరిజన పిల్లలు,మొత్తం 25,000 మంది పేద విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో చదువుకుంటున్నారు. చదువుతున్న దళిత,గిరిజన విద్యార్థుల ఫీజులను ప్రభుత్వం గత 2సం.ఎల నుండి విడుదల చేయడం లేదు.దీంతో ప్రైవేటు పాఠశాలలు ఈ స్కీం క్రింద చదువుతున్న విద్యార్థులను తమ ఫీజులను చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 16,000పైగా విద్యార్థులకు ప్రభుత్వం 175 కోట్లు రూపాయలు ఫీజులను విడుదల చేయకపోవడంతో కనీసం వసతిగృహాలలో భోజనంచేయడానికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వం ఈ ఫీజులను చెల్లించాలని ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి.రాష్ట్రంలో గిరిజన, దళిత విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలని దృక్పథంతో కార్పోరేట్ విద్యను అందించాలని,ఈ స్కీం ద్వారా చాలా మంది విద్యార్థులు తమ చదువులు సంతోషంగా చదువుతున్నారు.రాష్ట్రంలో ఈ స్కీంలో చదువుతున్న విద్యార్థులకు రావాల్సిన బకాయిలు 175కోట్లు ప్రభుత్వం విడుదల చేయాలని, దీనికోసం దశలవారీగా పోరాట రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. మొదటగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన పెండింగ్ లో ఉన్న 175కోట్ల రూపాయలు విడుదల చేయడానికి కృషి చేయాలనీ కోరుతూ..ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున కార్యక్రమాలకు పిలుపునివ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా అధ్యక్షా-కార్యదర్శ దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్కే మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# గనులలో అనుమతించబడిన పేలుడు పదార్థాల వినియోగంపై అవగాహన సదస్సు

,ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) నవంబర్ 18/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు 2024 నవంబర్ 18 సోమవారం గనులలో అనుమతించబడిన పేలుడు పదార్థాల వినియోగం పై అవగాహన సదస్సు" ఉమేష్ ఎం సావర్కర్ , డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ సెంట్రల్ జోన్ సనత్ కుమార్, డి డి ఎం ఎస్ మరియు కమలేష్ కుమార్ వర్మ, డిడిఎంఎస్ ఆధ్వర్యంలో మరియు ఎం. షాలేం రాజు, జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా అధికారులకు మరియు సుపర్వైజర్లకు ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథి మరియు విశిష్ట అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. బొగ్గు గనులలో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోయిన ఉద్యోగులకు 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే అందరితో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమ ముఖ్య అతిథి డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఎం సావర్కర్ మాట్లాడుతూ... అనుమతించబడిన పేలుడు పదార్థాలు మరియు డిటోనేటర్ల నాణ్యత, భద్రత మరియు పని తీరు లక్షణాలకు అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారించుకున్న తరువాతనే పేలుడు పదార్థాలను ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు. బ్లాస్టింగ్ సమయంలో రక్షణ సూత్రాలు పాటిస్తూ ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.బ్లాస్టింగ్ విధులు నిర్వహించు ఉద్యోగులు సిస్టమాటిక్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ ఓ పి) తప్పకుండా పాటించవలసినదిగా కోరడమైనది. బ్లాస్టింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సరియైన శిక్షణ ఇవ్వవలసినదిగా కోరడమైనది. బ్లాస్టింగ్ నిర్వాహణలో సూపర్వైజర్ పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది. బ్లాస్టింగ్ సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా తగు నివారణ చర్యలు తీసుకోవలసిందిగా సూచనలు చేయడం జరిగింది. అనంతరం ఎం.షాలేం రాజు , ఏరియా జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా మాట్లాడుతూ.. సింగరేణి నందు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ వారిచే ఆమోదించబడిన పేలుడు పదార్థాలు మరియు డిటోనేటర్లను బొగ్గు బ్లాస్టింగ్ చేయడం కొరకు ఉపయోగించడం జరుగుతుంది.ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు రక్షణ పట్ల పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రమాదరహిత ఉత్పత్తి కొరకు పటిష్టంగా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తద్వారా కొత్తగూడెం ఏరియా లో ప్రమాదములను పూర్తిగా నివారించడం జరుగుతుంది. యాజమాన్యము అన్ని రకాల రక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ వ్యక్తిగతంగా గాని, భౌగోళికంగా గాని, ఏదైనా ప్రమాదం జరిగే సూచనలు ఉంటే దానిని ముందుగానే పసిగట్టి అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత క్షేత్రస్థాయిలో పనిచేసే వర్క్ ఇన్స్పెక్టర్లు మరియు సూపర్వైజర్ల పై ఎంతో బాధ్యత ఉంటుంది కాబట్టి వారు పనిప్రదేశాలలో పనిచేసే కార్మికులకు ఎప్పటికప్పుడు రక్షణ పాటించవలసిన ఆవశ్యకతపై తగు సూచనలు చేస్తూ ఉండాలని జిఎం షాలేం రాజు సూచించారు.అనంతరం ఏఐటియుసి యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జున రావు మరియు ఐఎన్టియూసి యూనియన్ నాయకులు ఎండి.రజాక్ మాట్లాడుతూ ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు కార్మికుల రక్షణ, సంక్షేమం, ఆరోగ్యం పట్ల ఏరియాలో అనేక కార్యక్రమాలు కొనసాగుతూ ఉండటం సంతోషకరము. యూనియన్ ప్రతినిధులమైన మా సూచనలను పరిగణలోకి తీసుకొని సత్వర పరిష్కారాలు ఏరియా జిఎం గారు చర్యలు చెబడుతున్నారు. కాబట్టి ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణ మరియు పారిశ్రామిక ప్రశాంతతతో తన ప్రత్యేకతను చాటుకోవడం ఎంతో సంతోషదాయకం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కే. జీ తివారి జిఎం సేఫ్టీ కొత్తగూడెం రీజియన్,ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, ఏజెంట్ బి రవీందర్, పిఓలు %- % రమేష్, ప్రహ్లాద్, ఏరియా రక్షణ అధికారి ఎం వెంకటేశ్వరరావు, డీజీఎం (పర్సనల్) బి శివ కేశవరావు, ఏరియా సెక్యూరిటీ అధికారి వి.శ్రీనివాస్ అన్ని గనుల మేనేజర్లు, సేఫ్టీ అధికారులు తదితర ఉన్నత అధికారులు, అధికారులు, సుపర్వైజర్లు, ఆఫ్ లోడింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు

దేశంలోనే తొలి ప్రయోగాత్మక ప్లాంట్ సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ సింగరేణి భవన్, నవంబర్ 18, 2024 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నవంబర్ 18



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (సింగరేణి భవన్ )పర్యావరణహిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి సంస్థ మరో వినూత్న వ్యాపార విస్తరణ ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా కంపెనీ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల కార్బన్ డయాక్సైడ్ ను సేకరించి, దీనిని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్ లో చేపట్టనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, డిసెంబర్ 31 నాటికి పూర్తవుతుందని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తెలియజేశారు. ఈ త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకు వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఇ.ఎస్.పీ. (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్) ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ విధానంలో చివరిగా వాతావరణంలోకి అనుమతించబడిన వాయువు నుండి మాత్రమే ఈ కార్బన్ డయాక్సైడ్ వాయువును స్వీకరించడం జరుగుతుందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నీకి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు.పూర్తయిన సివిల్ నిర్మాణాలు: ఈనెలలో యంత్రాల ఏర్పాటు :కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్లాంట్ లో ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో కార్బన్ డైయాక్సైడ్ను సంగ్రహించే యూనిట్ ను, హైడ్రోజన్ జనరేషన్ యూనిట్ ను, కంప్రెషన్ యూనిట్ ను, మిథనాల్ డిస్టిలేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్ర విభాగాలలో కొన్ని ఇప్పటికే నిర్మాణ ప్రాంతానికి చేరుకోగా మరికొన్ని ఈ నెలాఖరుకు చేరుకోనున్నాయి. సింగరేణి, నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ రీసర్చ్ యూనిట్ అయిన సీఎం పిడిఐఎల్ వారి ఆర్థిక సహకారంతో, ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణ బాధ్యత మరియు ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్ మరియు బ్రెత్ అప్లైడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అప్పగించడం జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చు కానుంది.మిథనాల్ తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు ఈ ప్రయోగాత్మక ప్లాంటు ప్రారంభమైన తర్వాత రోజుకు 180 కేజీల మిథనాల్ తయారు జరగనుంది. ప్రస్తుతం దీనిని ఎవరికీ విక్రయించ బోవడం లేదు. ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున మిథనాల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సింగరేణి సంసిద్ధంగా ఉంది. మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్, సింథటిక్ ఫైబర్ వస్త్రాల తయారీలో, ప్లైవుడ్, పెయింట్స్ తయారీలో కూడా విస్తృతంగా వినియోగిస్తారు. కనుక వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా పెద్ద ఎత్తున మిథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఈ మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు సింగరేణి సంస్థ అమ్ముకునే అవకాశం ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశీయంగా ఉత్పత్తి దిశగా ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయితే అది భవిష్యత్లో ఏర్పాటు చేసే ప్లాంట్ల ద్వారా దేశానికి ఎంతో ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూర్చే అవకాశాలు ఉన్నాయి.

# మల్కంబ్ క్రీడా జట్ల ఎంపిక ను ప్రారంభించిన ఎంఈవో గురువారావు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో త్రినిటీ ఉన్నత పాఠశాల లో ఉమ్మడి నల్గొండ జిల్లా మల్కంబ్ క్రీడలో యు/14, యు/17, మరియు యు/19 బాల బాలికల పాఠశాల క్రీడా జట్ల ఎంపిక ప్రక్రియను చౌటుప్పల్ మండలం విద్యాశాఖ అధికారి గురువారావు ట్రినిటీ ఉన్నత పాఠశాలల చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు పి. కృష్ణమూర్తి గౌడ్ (పి ఈ టి ఎ టి ఎస్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రీడలను ప్రారంభించి మల్కంబ్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.క్రీడల అబ్జర్వర్ గా వి బిక్కు వ్యవహరించారు. ఈ క్రమంలో త్రినిటీ ఉన్నత పాఠశాల డైరెక్టర్%ఁ% ప్రిన్సిపల్ వి మంజుల మల్కంబ్ కోచ్ ఎం. గోపాల్ (పీ ఈ టి) ఎన్ కిరణ్, జి మహేష్ పాల్గొన్నారు. బాలికల కోచ్ ఎన్ సుమతి టి వినోద పాల్గొన్నారు.ఎంపికైన ఉమ్మడి నల్గొండ జిల్లా మల్కంబ్ క్రీడాకారులుయు/14 బాలబాలికలు అక్షిత, చిత్రాక్షి, వైష్ణవి, సాన్విత, మోక్షిత, సంస్కృతి, మణి, సాత్విక్, శ్రీ గణేష్, రాదేశ్యామ్, చరణ్ సాయి, కరణ్. యు/17 బాలబాలికలు లోహిత,నీరజ,సాత్విక,కీర్తి,వైష్ణవి, ప్రీతి చరణ్య, శ్రీ హర్ష,గణేష్, గణేశ్వర్,దీక్షిత్, దిలీప్, మణిదీప్. యు/19 బాల బాలికలు సహస్ర, దిశ, జ్ఞాన శ్రీ, హారిక,లాస్య,అక్షిత,హేమంత్, సాయిశశాంక్,అభినవ్,అనీష్,విశాల్,భార్గవ్

# దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు.

ప్రతి ఒక్కరూ భక్తి భావం ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి.
అల్లాదుర్గం మండలంలో లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం దర్శించుకున్న మంత్రివర్యులు,రాజా నర్సింహా పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన అర్చకులు.
ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)అల్లాదుర్గాం




లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ,దేవాలయాలు ప్రశాంతతకి నిలయాలని, ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతన భక్తి భావం అలవర్చుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు,మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దర్శించుకున్నారు అర్చకులు పూర్ణకుంభంతో మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. మంత్రివర్యులు, లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు,అనంతరం ప్రజలలో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లయ్య, సీఐ రేణుక, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పోడు భూములకు త్రీఫేస్ కరెంట్ అందజేయాలి

టీఏజీఎస్ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో కువినతి పత్రం
ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



పోడు భూములకు పట్టాలు వచ్చి వ్యవసాయం చేసుకుంటున్న సాగు భూములకు బోర్లు త్రీఫేస్ కరెంట్ లైన్ అనుమతి ఇవ్వాలని టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య ఆధ్వర్యంలో భద్రాచలం ఐ టి డి ఏ పి ఓ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలోని 180 గిరిజన కుటుంబాలకు చెందిన సుమారు 500 ఎకరాల పోడు భూములకు పట్టాలు ఉన్నాయని వాటికి సరైన సాగునీరు విద్యుత్ సౌకర్యం లేక పంటలు సమృద్ధిగా పండక పోవడంతో ఆ కుటుంబాలు ఆవేదనను భద్రాచలం ఐటిడిఏ పిఓ కి వినతిపత్రం ద్వారా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వ్యవసాయ బోర్లు పర్మిషన్ మీ గ్రామపంచాయతీలో గ్రామసభ జరిపి మీ సమస్యను పరిష్కారం చేస్తానని ఐటీడీఏ పీవో రాహుల్ హామీ ఇచ్చారు. అదేవిధంగా కారం పుల్లయ్యమాట్లాడుతూ చర్ల మండలం విజయ్ కాలనీ సంబంధించిన ఆదివాసి రైతులు రెవెన్యూ పట్టాలు 23 మందికి ఉన్నాయి కానీ సొంతంగా వ్యవసాయ బోర్లు మరియు త్రీఫేస్ విద్యుత్ లైన్ కు డిడి కట్టి ఎంత స్తోమత లేని కారణంగా తమరి మాకు మా భూములకు పంట బోర్లు త్రి ఫేస్ కరెంటు పిచ్చి మమ్మల్ని ఆదుకోగలరని ఆ ఆదివాసి మహిళా రైతులు పివో కోరారు, సానుకూలంగా స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తాం అని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టీఏజీఎస్ భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, చర్ల మండలం ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, ఆదివాసి రైతులు శ్యామల కాంతయ్య, పర్శిక రామ్ కిరణ్, గట్టుపల్లి సురేష్, సోడి నాగమణి ,సోయం రవి, కారం మహేష్, తెల్లం నాగేశ్వరావు, తుర్రం సమ్మక్క ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి, కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులుస్వీకరించిన.

జిల్లాఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి ఎస్.
ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిది):



సోమవారం రోజు మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని, చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా, సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన, ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలియజేశారు, ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## మిర్యాలగూడ కోర్ట్ నూతన గవర్నమెంట్ ప్లీడర్లని సన్మానించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్: 18

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంమిర్యాలగూడ కోర్ట్ లో నూతనంగా నియమింపబడిన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గోదల వెంకటరెడ్డి ని మరియు స్పెషల్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ల్యాండ్ అక్విషన్ ) మట్టపల్లి శ్రీధర్ గౌడ్ ని వారి లా ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన హైకోర్టు న్యాయవాది, ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్వకేట్ వృత్తి అనేది చాల ఉన్నతమైన ప్రొఫెషన్ అని, దాని ద్వారా ఎంతో మంది పేద ప్రజలకి ఉపయోగపడే విధంగా సేవ చేయొచ్చు అని, ప్రభుత్వం తరుపున అన్ని వర్గాల వారికి వీరి సేవలు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని నూతన ప్లీడర్స్ ని కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు బి.సి విద్యార్థి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు కొర్రపిడత సురేష్ యాదవ్, బి.సి సంఘం టౌన్ అధ్యక్షులు చిలుకల మురళి యాదవ్, మన్నెం కోటి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వైజ్ఞానిక సదస్సు ఘనంగా ప్రారంభం



ప్రజా గొంతుక నవంబర్ 18 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వరావుపేట నియోజకవర్గం లో అన్నాపురెడ్డిపల్లి మండలంలో అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన వైజ్ఞానిక సదస్సు సోమవారం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారి అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైనది.ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి,జిల్లా సైన్స్ ఆఫీసర్ జగపతి రాజు,వరంగల్ నియోజకవర్గ స్థాయి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి,సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారిని స్వరూపారాణి మరికొందరు ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సతస్సును ప్రారంభించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో పలు పాఠశాలల నుంచి విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశమునకు హాజరైన జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

పెద్దపల్లి జిల్లా లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పబ్లిక్ హెల్త్ మేనేజర్/సి.ఓ.నీరుకుళ్ళ పారిజాతం– సత్యనారయణ వారికి నూతన గృహ ప్రవేశం కు హాజరై శుభాకాంక్షలు తెలిపి ఇద్దరికీ బట్టలు పెట్టిన జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా.ఈ కార్యక్రమంలో అడ్డగుంటపల్లి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పబ్లిక్ హెల్త్ మేనేజర్ అనిత, ఏఎన్ఎంలు పద్మ, శారద, స్వీపర్ పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాపుట్టినరోజు వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

వరంగల్ జిల్లా యూత్ నాయకుడు రేణికుంట్ల ప్రమోద్ కుమార్ గారి ఏకైక కుమార్తె రేణికుంట్ల రూతు ప్రభు జన్మదిన వేడుక హనుమకొండలోని వారి గృహమునందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పవన్ కృష్ణ ట్రావెల్స్ యజమానులు మిత్రులు బంధువులు దీవెనలు అందజేశారు

## శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాధ దేవాలయంలో



ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో మూడో సోమవారం సందర్భంగా ఘనంగా కార్తీక పూజలు
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

పరమశివుని కి కార్తీకమాసంలో పూజలను చేయడం ద్వారా భక్తులకు మహా శివుని ఆశీస్సులు లభిస్తాయని శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ దేవాలయం ప్రధాన అర్చకులు ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ సోమవారం తెలిపారు. కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా శివాలయానికి తెల్లవారుజామున నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివలింగానికి పూలమాలతో అలంకరణ చేసి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణతో అధిక సంఖ్యలో పాల్గొని భక్తులు పారవశ్యాన్ని చాటారు. కార్తీక మాసంలో ప్రతిరోజు సాయంత్రం ఆకాశ దీపాన్ని వెలిగిస్తామని చెప్పారు. పరమ శివునికి పూజలు చేయడం ద్వారా ప్రజలు కోరిన కోరికలు తీరి, కష్టాలు తొలగిపోతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో సహాయ అర్చకులు సాగర శర్మ, ఆలయ సిబ్బంది సతీష్ పాల్గొన్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్న దాసరి ఉష .




ప్రజా గొంతుక న్యూస్/ఓదెల

ఓదెల మండలం హరిపురం గ్రామ బి ఆర్ ఎస్ మాజీ సర్పంచ్ కర్ర మహేందర్ రెడ్డి కుమారుడు సాయి ప్రతాప్ రెడ్డి , అఖిల రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని వారికి శు భాకాంక్షలు తెలియజేసిన పెద్దపెల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకురాలు దాసరి ఉష ఈ కార్యక్రమంలో హరిపురం బి ఆర్ ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, శ్రీరాంపూర్ మండల్ పెగడపల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు కూకట్ల నవీన్ కుమార్ యాదవ్, హరిపురం గ్రామ యువకులు గ్యరవేణి రమేష్, ఐలయ్య, సదయ్య, చంద్రయ్య, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడి నూతన గృహ ప్రవేశ వేడుకలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి నూతన గృహప్రవేశ పూజా కార్యక్రమం నిర్వహించారు.గృహప్రవేశ కార్యక్రమం ఎంతో ఘనంగా, వైభవంగా పెద్దలు, పండితులు సమక్షంలో పూజా కార్యక్రమాలతో నిర్వహించినారు. ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, అందరూ ఎంతో ఆత్మీయతతో దగ్గరుండి కోడూరి మహాత్మాచారి దంపతుల చేత వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ జంగిటి నరేష్ ,లక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పెద్దటి యాదగిరి, మోహన్ రెడ్డి, పెద్దటి శ్రీను, కూరల వెంకన్న , ఎండి గౌస్ , చిమ్ముల సుధాకర్,పెద్ద శెట్టిమోహన్ రెడ్డి, ఏనుగుల కనకయ్య, భాస్కర్ చారి ,పులిగిల్ల కనకయ్య, వడ్డేపల్లి వెంకటరెడ్డి,ఎనుగుల కుమార్,అల్వాల రమేష్ ,బొమ్మెర్ల యాదగిరి, తమ్మిడి మహేందర్, గంధ మల్ల జంపయ్య, పందిపెల్లి నర్సిరెడ్డి, పందిపెల్లి ఎల్లారెడ్డి, జార్జి,పాతూరి రామ్మోహన్ రెడ్డి, అల్వాల బిక్షపతి, అల్వాల అంజయ్య, అబ్బులు, పురాణం శ్రీను,రాగిరి సత్తయ్య, గోలి బుచ్చిబాబు, కంఠం కరుణాకర్, కంఠం భాస్కర్ , కురాకుల రవి, ఎండి యాకూబ్, కంఠం కనకయ్య,బోడపట్ల ఐలయ్య , బొట్టు గణేష్, పెద్ద శెట్టిమోహన్ రెడ్డి, ఎండియూసబ్, ఎండి ఆశాం, ఎండి షాబుద్దీన్, ఎర్రోజు కృష్ణమోహన్ కోడూరి వెంకట్ చారి,కోడూరి చంద్రమౌళి, కోడూరి రాములు, సుద్దూజు నరసింహ చారి, కోడూరి సిద్ధులు, కోడూరి నరసింహ చారి, మహంకాళి వెంకటయ్య, యాదిగిరి చారి, మహంకాళి శ్రీను, మహంకాళి బ్రహ్మాచారి, కోడూరి కార్తీక్, మహంకాళి బాల చారి, వేములవాడ బాలరాజు, మడి బోజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ మైదానం కోసం ధర్నా

ప్రజా గొంతుక డెస్క్ కరీంనగర్,స్థానిక యువత, పట్టభద్రుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు స్వతంత్ర ఎమ్ఎల్సి అభ్యర్థి ముస్తాక్ అలీ ఆధ్వర్యంలో ఈ రోజు ధర్నా నిర్వహించబడింది. క్రికెట్ మైదానం నిర్మాణానికి తక్షణ భూఅంశాన్ని కేటాయించాల్సిన అవసరాన్ని ఉంది అన్నారు, జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా వినతిపత్రం అందజేసిన ముస్తాక్ అలీ, క్రీడలు సమాజానికి, ముఖ్యంగా యువ పట్టభద్రులు మరియు క్రీడాకారుల కోసం కలిగించే మార్పు శక్తిని ప్రస్తావించారు.పెద్ద సంఖ్యలో వచ్చిన మద్దతుదారుల సమక్షంలో మాదకద్రవ్యాలకు చెక్ పెట్టండి, ఆరోగ్యానికి ఓకే చెప్పండి" "యువతకు మద్దతు ఇవ్వండి" వంటి శక్తివంతమైన నినాదాలు ప్రతిధ్వనించాయి. యువతను దుష్ప్రభావాల నుండి దూరంగా ఉంచేందుకునిర్మాణాత్మకఆకర్షణీయమైన కార్యకలాపాలను అందించడం ఎంతగానో అవసరమని ఈ నినాదాలు గుర్తుచేశాయి.ధర్నాలో పాల్గొన్న కమ్యూనిటీ నాయకులు మరియు స్థానిక యువత తమ మద్దతు వ్యక్తం చేసి, క్రికెట్ మైదానం క్రీడా ప్రతిభను పెంపొందించడమే కాకుండా, ప్రాంతానికి గర్వంతో కూడిన ప్రేరణకరమైన కాంతివంతమైన చిహ్నంగా నిలుస్తుందని అన్నారు.

